## الاحاديث الضعيفة والموضوعة

# బలహీనమైన, కాల్పనికమైన హదీసులు

**عن معاذ أن النبي صلى الله عليه وسلم حين بعثه إلى اليمن قال له : « كيف تقضي إذا عرض عليك قضاء ؟ قال : أقضي بما في كتاب الله ، قال : فإن لم يكن في كتاب الله ؟ قال : بسنة رسول الله صلى الله عليه وسلم ، قال : فإن لم يكن في سنة رسول الله ؟ قال : أجتهد رأيي لا آلو ، قال : فضرب رسول الله صلى الله عليه وسلم صدره » وقال : « الحمد لله الذي وفق رسول رسول الله لما يرضي رسول الله صلى الله عليه وسلم »**

1. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం; దైవప్రవక్త (సఅసం) ఆయన్ని (పాలకునిగా చేసి) యమన్‌కు పంపిస్తున్నప్పుడు ఇలా ఉపదేశించారు: " ముఆజ్! నీ దగ్గరకు వివాదాలు వస్తే నువ్వు వాటికి సంబంధించిన తీర్పులు ఎలా ఇస్తావు?" దీనికి హజ్రత్ ముఆజ్ (రజి), 'దైవగ్రంథం ప్రకారం' అని బదులిచ్చారు. "ఒకవేళ ఆ సంగతి దైవగ్రంథంలో లేకుంటే...?" అని దైవప్రవక్త (సఅసం) ప్రశ్నించగా, 'అప్పుడు దైవప్రవక్త (స) విధానాన్ని అనుసరిస్తాను' అని హజ్రత్ ముఆజ్ (రజి) సమాధానమిచ్చారు. "ఒకవేళ దైవప్రవక్త (స) విధానంలో కూడా సమస్యకు పరిష్కారం లభించకపోతే ఏం చేస్తావు?" అని మహాప్రవక్త (సఅసం) ప్రశ్నించగా, ' అప్పుడు నేను నా వివేచనను తెలివి తేటల్ని ఉపయోగించి విషయావగాహనకు వస్తాను. ఈ విషయమై ఎలాంటి అలసత్వాన్నీ చూపను' అని హజ్రత్ ముఆజ్ బదులిచ్చారు. ఉల్లేఖకుని కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) ఆయన రొమ్ముపై చేయి చరచి ఇలా అన్నారు. దైవప్రవక్త (సఅసం) ప్రతినిధికి ఇలాంటి సద్బుద్ధినొసగిన శక్తిమంతునికే సకల స్తోత్రాలు. దీంతో దైవప్రవక్త (స) కూడా ప్రసన్నులయ్యారు."

వివరణ: ఈ హదీసు నిరాధారమైనది, త్రోసిపుచ్చదగినది. వివరాల కోసం "అహాదీసుజ్జయీఫ వల్ మవ్‌జూఅ (రచన: అల్లామా నాసిరుద్దీన్ అల్-బానీ) గ్రంథం రెండవ సంపుటిలో 881 వ హదీసును చూడండి.

### اختلاف أمتي رحمة

2. " నా అనుచర సమాజంలో గల అభిప్రాయభేదం కారుణ్యానికి చిహ్నం".

వివరణ: ఈ హదీసుకు ఎలాంటి ఆధారం లేదు. వివరాల కోసం " అహదీసుజ్జయిఫ వల్ మవ్‌జూ అ" గ్రంథం – మొదటి సంపుటిలోని 57వ హదీసును చూడగలరు.

**إنها تكون بعدي رواة يروون عني الحديث فاعرضوا حديثهم على القرآن فما وافق القرآن فخذوا به وما لم يوافق القرآن فلا تأخذوا به**

teluguislam.net

3. " నా తరువాత జనులు హదీసులు వివరిస్తారు. వారు వినిపించిన హదీసులను ఖురాన్ ద్వారా పరికించండి. ఖురాన్ అనుగుణంగా ఉంటే స్వీకరించండి. ఒక వేళ హదీసు గనక ఖురాన్ కనుగుణంగా లేక పోతే స్వీకరించకూడదు."
వివరణ: ఈ హదీసు బలహీనమైనది. వివరాలకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్‌జూఅ" గ్రంథం:- మూడవ సంపుటిలోని 1087 వ హదీసును చూడండి.

**أصحابي كالنجوم بأيهم اقتديتم اهتديتم**

4. "నా సహచరులు నక్షత్రాల్లాంటివారు. వారిలో ఏ ఒక్కరిని అనుసరించినా సన్మార్గం పొందుతారు.
వివరణ: ఈ హదీసు కల్పించబడినది. దీనికి సంబంధించిన తప్సీళ్ళకోసం "అహదీసుజ్జయీఫ వల్ మవ్‌జూఅ" గ్రంథం – మొదటి సంపుటిలోని 58వ హదీసును గమనించండి.

**أهل بيتي كالنجوم بأيهم اقتديتم اهتديتم**

5. "నా ఇంటివారలు నక్షత్రాల్లాంటివారు. వారిలో ఏ ఒక్కరిని అనుసరించినా సన్మార్గం పొందుతారు".
వివరణ: ఈ హదీసు బూటకం. తప్సీళ్ళకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం – మొదటి సంపుటి లోని 62వ హదీసును పరిశీలించండి.

**يكون في أمتي رجل قال له محمد بن إدريس أضر على أمتي من ابليس ، و يكون في أمتي رجل يقال له أبوحنيفة هو سراج أمتي**

6. "నా ఉమ్మత్‌లో ఒక వ్యక్తి ఉంటాడు. అతనిపేరు ముహమ్మద్ బిన్ ఇద్రీస్ (అంటే ఇమామ్ షాఫయి). అతడు నా అనుచర సమాజం పాలిట ఇబ్లీస్ కన్నా ఎక్కువ హానికరమైన వాడు. ఇంకా నా అనుచర సమాజంలో అబూహనీఫా అనే వ్యక్తి ఉంటాడు. అతడు నా అనుచర సమాజానికి దీపం వంటివాడు.
వివరణ: ఈ హదీసు కాల్పనికమైనది. ప్రజలు తమ ఇమాముల పట్ల మితిమీరిన ప్రేమాభిమానాల మూలంగా చాలా పెద్ద విషయాలను తమకోసం సులువు చేసుకున్నారు. వివరాలకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం –రెండవ సంపుటిలోని 570వ హదీసును చూడండి.

**اتبعوا العلماء فإنهم سرج الدنيا و مصابيح الآخرة**

7. "పండితులను (ఉలమాలను) అనుసరించండి. ఎందుకంటే వారు ఇహలోకపు దీపాలు, పరలోకపు లాంతర్ల వంటివారు".
వివరణ: ఈ హదీసు ఒక కల్పన, తప్సీళ్ల కోసం "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం – మొదటి సంపుటిలోని 378వ హదీసును చూడండి.